ఈనాడు
epaper.eenadu.net

# రూ. 7,313 కోట్లు రాష్ట్రం వాటా

# రూ. 4,230 కోట్లు కేంద్రం ఖర్చు

- మెట్రో రెండోదశకు పరిపాలన అనుమతులు
- కేంద్ర, రాష్ట్ర సంయుక్త ప్రాజెక్టుగా అమలు.. సర్కారు ఉత్తర్వులు

ఈనాడు, హైదరాబాద్: రాజధానిలో మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు పరిపాలన అనుమతులు జారీ చేస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండోదశ మొదటి భాగంలో 76.4 కి.మీ. మార్గానికి రూ.24,269 కోట్ల వ్యయం అవుతుందని సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లో అంచనా వేశారు. డీపీఆర్‌పై గత నెల 26న చర్చించిన రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా పరిపాలన అనుమతులు జారీ చేస్తూ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను జత చేస్తూ ట్రాఫిక్ అధ్యయన నివేదికలతో కలిపి డీపీఆర్‌లను కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు.



## రెండు భాగాలుగా...

హైదరాబాద్‌లో దాదాపు రూ.22వేల కోట్లతో మొదటి దశ మెట్రో చేపట్టారు. ...మిగతా 2లో

Date : 03/11/2024 EditionName : GREATER HYDERABAD
PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# రాష్ట్రం వాటా రూ.7,313 కోట్లు...
# కేంద్రం ఖర్చు రూ.4,230 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

మూడు కారిడార్లలో 69 కి.మీ. మేర ప్రస్తుతం సేవలు అందిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామిగా ఇది గుర్తింపు పొందింది. మెట్రో రెండోదశని 2 భాగాలుగా చేపట్టాలని నిర్ణయించింది.

- మొదటి భాగంలో (పార్ట్-ఏ) ఐదు కారిడార్లు ఉన్నాయి. కారిడార్-4 నాగోల్-శంషాబాద్ విమానాశ్రయం(36.8 కి.మీ.), కారిడార్-5 రాయదుర్గం- కోకాపేట నియో పోలిస్(11.6 కి.మీ.), కారిడార్-6 ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట(7.5 కి.మీ.), కారిడార్-7 మియాపూర్- పటాన్‌చెరు(13.4 కి.మీ.), కారిడార్-8 ఎల్బీనగర్- హయత్‌నగర్ (7.1 కి.మీ.) కలిపి 76.4 కి.మీ. మార్గాలు ఉన్నాయి.
- రెండో భాగం(పార్ట్-బీ)లో కారిడార్-9 శంషాబాద్ విమానాశ్రయం- ఫోర్త్ సిటీ వరకు(40 కి.మీ.) ప్రతిపాదించారు. రెండు భాగాలు కలిపి రెండోదశలో 116.4 కి.మీ.లకు పరిపాలన అనుమతులు జారీ చేసింది.
- రెండోదశ మొదటి భాగంలోని ఐదు కారిడార్ల మదింపు అనంతరం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్య(జేవీ) ప్రాజెక్టుగా చేపట్టాలని నిర్ణయిస్తూ పరిపాలన అనుమతులు జారీ చేశారు.
- రూ.24,269 కోట్ల ప్రాజెక్టులో తెలంగాణ ప్రభుత్వం వాటా (30%) రూ.7,313 కోట్లు కాగా, కేంద్రం వాటా(18%) రూ.4,230 కోట్లు.
- జైకా, ఏడీబీ, ఎన్‌డీబీ వంటి సంస్థల నుంచి రూ.11,693 కోట్లు (48%) రుణాలుగా, పీపీపీలో రూ.1,033 కోట్లు(4%) సమకూర్చుకోనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

Date : 03/11/2024 EditionName : GREATER HYDERABAD PageNo :